క్లుప్తంగా

నేడు విద్యుత్ అంతరాయం

గండేడ్: వెన్నాచేడ్ సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరా ఉండదని గండేడ్ ట్రాన్స్‌కో ఏఈ శ్రీకాంత్ తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేయనున్నట్లు వివరించారు. వెన్నాచేడ్, లింగాయపల్లి, కప్లాపూర్, జానంపల్లి, గోవింద్‌పల్లి, వరహగిరిపల్లి, గొల్లగడ్డ తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉదయం 11.30 గంటల నుంచి 2.30 గంటల వరకు నిలిపివేస్తామన్నారు.

తిరుమలలో గురుకుంట భజనబృందం



నవాబుపేట: తిరుమల తిరుపతిలో నిర్వహించే అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో గురుకుంట వీరాంజనేయ భజన బృందం సోమవారం పాల్గొంది. ఈ సందర్భంగా స్వామివారి గీతాలను భజన మండలి సభ్యులు ఆలపించారు. జంగయ్య, భాస్కర్‌రెడ్డి, చంద్రయ్య, వెంకటయ్య, రామయ్య ఉన్నారు.

ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ

నవాబుపేట: ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ సోమవారం నుంచి ప్రారంభించినట్లు ఎంపీడీఓ జయరాంనాయక్ తెలిపారు. ఉపాధి సిబ్బంది, సామాజిక తనిఖీ బృందాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అన్ని గ్రామాల్లో పనులు పరిశీలన చేసి గ్రామసభ నిర్వహించిన అనంతరం మండల మండల స్థాయి సమీక్ష ఉంటుందని వివరించారు. ఏపీఓ జ్యోతీ, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

అధ్యక్షుడిగా రమేష్‌నాయక్

జడ్చర్ల టౌన్: గిరిజన విద్యార్థిసంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా జడ్చర్లకు చెందిన వి.రమేష్‌నాయక్‌ను నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు ఇందల్ రాథోడ్ నియామక పత్రంను సోమవారం అందజేశారు. రమేష్‌నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం నిత్యం పాటు పడతామని తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

చిన్నచింతకుంట: వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ శేఖర్ వాహనదారులకు సూచించారు. సోమవారం చిన్నచింతకుంట మండల కేంద్రంలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాలను తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

భూత్పూర్‌లో కార్గోసేవలు

భూత్పూర్: పట్టణంలో కార్గో సేవలను సోమవారం ఆర్టీసీ అధికారి ఇసాక్ ప్రారంభించారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి సేవలను అందించనున్నట్లు వివరించారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, కార్గో ఏజెంట్ సత్తయ్య గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం

చిన్నచింతకుంట: పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం దమగ్నాపురంలో ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు వెంకటేష్, కోఆప్షన్ మెంబర్ మహిమూద్ పాల్గొన్నారు.

దేవరకద్ర: పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం దేవరకద్ర, కౌకుంట్ల మండలాలకు చెందిన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు మండల అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విద్య, ఉపాధిపై ప్రభుత్వ నిర్లక్ష్యం

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: విద్య, ఉపాధి రంగాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ పేర్కొన్నారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. బడ్జెట్‌లో అరకొర నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నట్లు ఆరోపించారు. సీతారాం, సంజీవ్, శివకుమార్, శ్రీలత, అఖిల, కృపాకర్, శివకుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

మహమ్మదాబాద్: ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ముందుండే సంఘం పీఆర్‌టీయూనే అని మాజీ అధ్యక్షుడు విజయానంద్‌రెడ్డి తెలిపారు. సోమవారం మహమ్మదాబాద్ ఉన్నత పాఠశాల నుంచి వివిధ మండలాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సంఘం తరఫున సన్మానించారు. నూతన అధ్యక్షుడిగా పాండుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా హన్మంతును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జైపాల్‌రెడ్డి, వేణుగోపాల్, రవీందర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



అడ్డాకులలో ర్యాలీ..



జడ్చర్లలో ర్యాలీ..



పోతులమడుగులో వ్యాసరచన పోటీ

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత

● జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛదనం- పచ్చదనం



జిల్లాకేంద్రంలో సచ్ఛదనం- పచ్ఛదనంలో పాల్గొన్న కలెక్టర్ విజయేందిర, ఇతర అధికారులు

సాక్షినెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, మున్సిపాలిటీలు, గ్రామాల్లో సోమవారం స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

■ మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో 'స్వచ్ఛదనం .. పచ్ఛదనం'లో భాగంగా మొదటి రోజు సోమవారం అన్ని వార్డులలో వివిధ కార్యక్రమాలు చేపట్టారు. శేషాద్రినగర్‌లో మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు. ఏనుగొండ జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిశీలకులు అశోక్‌కుమార్ (రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్) తనిఖీ చేశారు. 42వ వార్డులో జరిగిన కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి, 24, 25వ వార్డులలో జరిగిన కార్యక్రమాలను ఏఎంసీ జె.పవన్‌కుమార్, 43, 44వ వార్డులలో జరిగిన కార్యక్రమాలను ఆర్ఓ మహమ్మద్ ఖాజా పరిశీలించారు. వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

■ దేవరకద్రలో మార్కెట్ యార్డు నుంచి జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో మాట్లాడారు. పరిశుభ్రతను, పచ్ఛదనాన్ని పెంచడానికి కార్యక్రమం రూపొందించినట్లు వివరించారు. పర్యావరణ రక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వివరించారు. ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఈఓ సీత్యానాయక్, నాయకులు అరవింద్‌రెడ్డి, అంజిల్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

■ జడ్చర్లలో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రాజయ్య, సీఐ ఆదిరెడ్డి, ఎంఈఓ మంజులాదేవి తదితరులు పాల్గొన్నారు.

■ మిడ్జిల్‌లో మండల ప్రత్యేకాధికారి వెంకటేష్, హెచ్ఎం సరస్వతి, వైద్యాధికారి శివకాంత్, ఏపీఎం రాందాస్, కార్యదర్శి సాయన్న, మాజీ ఎంపీటీసీ గౌస్ నాయకులు పాల్గొన్నారు.



నవాబుపేటలో ర్యాలీ..

■ అడ్డాకుల, మూసాపేట మండలాల్లో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.

■ నవాబుపేటలో జిల్లా కోఆపరేటివ్ అధికారి పద్మ, మండల అధికారులు నాన్యనాయక్, జయరాంనాయక్, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, బంగ్లరవి, నర్సింహచారీ, మాజీ సర్పంచ్ గోపాల్‌గౌడ్, అంజయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

■ భూత్పూర్‌లో మున్సిపల్ కమిషనర్ సురేందర్ రెడ్డి, చైర్మన్ బస్వరాజ్‌గౌడ్, ఎంపీవో శ్రీదేవి, ఆయా గ్రామాల కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

■ మహమ్మదాబాద్‌లో తహసీల్దార్ తిరుపతయ్య, ఎంపీఓ నరేందర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

■ గండేడ్‌లో మండల స్పెషల్ ఆఫీసర్ ఛత్రునాయక్, ఎంపీడీఓ దేవన్న, మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, జీహెచ్ఎం ఆర్.జనార్దన్ పాల్గొన్నారు.

నంచర్ల పాఠశాలలో చోరీ

మహమ్మదాబాద్: నంచర్ల ప్రాథమిక పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆదివారం సెలవుదినం కావడంతో రాత్రి వేళలో తరగతి గది కిటికీ తలుపులు విరగ్గొట్టి లోపలికి చొరబడి ఫ్యాన్‌తో బాటు చిన్నచిన్న వస్తువులు కూడా ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం హెచ్ఎం భీంరెడ్డి వచ్చి చూశారు. చోరీ జరిగినట్లు గుర్తించారు. పాఠశాల వెనుక భాగంలో ప్రహరీ లేకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారిందని అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని ఉపాధ్యాయులు అన్నారు. సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు పాఠశాలకు వచ్చి పరిశీలించారు.

ఆర్థికసాయం

దేవరకద్ర: కోయిల్‌సాగర్‌లో కాంగ్రెస్ కార్యకర్త వడ్డెర వెంకటేశ్ తండ్రి రాములు సోమవారం మరణించగా.. బాధితకుటుంబాన్ని నాయకులు పరామర్శించారు. జీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం చేశారు. చైర్మన్ కోన రాజశేఖర్, మాజీ సర్పంచ్ వెంకటేశ్ ఉన్నారు.

ఇసుక టిప్పర్ సీజ్

నవాబుపేట: కారూర్ వాగులో నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను సీజ్ చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు. సోమవారం కారుకొండ గేట్ సమీపంలో పోలీసులు వెంబడించి సదరు టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. డ్రైవర్ పరారు కాగా టిప్పర్ యజమాని లింగంపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

మహిళ అదృశ్యం

హన్వాడ: చిన్నదర్పల్లికి చెందిన పద్మమ్మ అదృశ్యమైందని ఎస్ఐ వెంకటేష్ సోమవారం పేర్కొన్నారు. మతిస్థిమితం సరిగ్గాలేని కారణంగా గత నెల 30న ఇంట్లోంచి వెళ్లి ఇప్పటివరకు ఇంటికి తిరిగిరాలేదని వివరించారు. ఆమె భర్త కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కారును ఢీకొట్టిన లారీ

జడ్చర్ల: మల్లెబోయిన్‌పల్లి శివారులో 44వ నంబర్ జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న కారును వెనుక నుంచి ఓలారీ ఢీ కొట్టిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. హైదరాబాద్ వైపు వెళ్తుండగా జరిగిన ఘటనలో కారులో ఉన్న దంపతులు స్వల్పంగా గాయపడ్డారు. వారిని వెంటనే హైదరాబాద్‌కు పంపించారు. ఘటనపై ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

మహబూబ్‌నగర్ క్రైం: ఓ వ్యక్తి ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. టూటౌన్ ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం..వికారాబాద్ జిల్లాకు చెందిన అశ్వక్ మెహిదీద్దిన్(48) రెండేళ్లుగా పాలమూరు జిల్లా కేంద్రంలోని షాషాబ్‌గుట్టలో భార్య, ఇద్దరూ కుమార్తెలతో కలిసి అద్దెకు నివాసం ఉంటున్నాడు. పట్టణంలోని పెట్రోల్ బంక్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 4న కుటుంబ సభ్యులు వీరన్నపేటలో బంధువుల పెళ్లికి వెళ్లిన క్రమంలో రాత్రి 11గంటల ప్రాంతంలో ఇంట్లో ఓ గదిలోని ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పెళ్లి పూర్తి అయిన తర్వాత ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు ఎంత పిలిచిన బయటకు రాకపోవడంతో డోర్ పగలకొట్టి లోపలికి వెళ్లి చూడగా అశ్వక్ ఫ్యాన్‌కు వేలాడుతూ కన్పించాడు. కాగా ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కడుపునొప్పి తట్టుకోలేక వృద్ధురాలు..

మహబూబ్‌నగర్ క్రైం: కడుపునొప్పి బాధ తట్టుకోలేక ఓ వృద్ధురాలు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. టూటౌన్ ఎస్ఐ ఓబుల్‌రెడ్డి కథనం ప్రకారం..జిల్లా కేంద్రంలోని పాత మోతీనగర్‌కు చెందిన రొడ్డ సులోచన(63) సోమవారం మధ్యాహ్నం ఇంట్లోని గదిలో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుంది. కాగా ఆమెకు మూడు నెలల కిందట ఎర్నియా ఆపరేషన్ జరిగింది. నాటి నుంచి కడుపునొప్పితో బాధ పడుతూ ఉండేది. తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె కొడుకు భీంరాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

లెక్చరర్స్ ఫోరం అధ్యక్షుడిగా వెంకట్‌రెడ్డి



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా విజేత వెంకట్‌రెడ్డిని ఎంపిక చేసినట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు కత్తివెంకట్ స్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శిగా మల్లేష్, ఉపాధ్యక్షుడిగా శ్రీశైలం ఎంపికైనట్లు వివరించారు. లెక్చరర్స్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.

హామీలు నిలబెట్టుకోవాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పంచాయతీ కార్మికుల వేతనాల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని.. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కురుమూర్తి, తెలంగాణ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ డిమాండ్ చేశారు. అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావుకు వినతి సమర్పించారు. ఈనెల 8న ఒక్క రోజు సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు.

విరాళాల సేకరణ

మాగనూర్: కేరళ రాష్ట్రం వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి బీభత్సానికి గుర్తై కొండ చరియలు విరిగిపడి పెద్ద విపత్తు సంభవించిందని, దేశ ప్రజలందరూ స్పందించి మానవతా దృక్పథంతో బాధితులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యుడు పుంజనూరు ఆంజనేయులు అన్నారు.. సోమవారం మండలంలోని పార్టీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. బాధితకుటుంబాలకు రూ. 7563లను సేకరించినట్లు తెలిపారు.

నారాయణపేట రూరల్: కేరళ రాష్ట్రం వయనాడ్‌లో జరిగిన విపత్తుకు గిరిజన విద్యార్థులు ఆర్థిక సాయం చేసి ఔదార్యం చాటుకున్నారు. ఊటకుంట తండాకు చెందిన చిన్నారులు గ్రామంలో తిరుగుతూ సహాయనిధికి చందాను వసూలు చేశారు. చిన్నపాటి తండాలో రూ. 2086లను జమాచేసి సీఎం సహాయనిధికి బ్యాంకులో జమచేశారు. సంచెక్కును పాఠశాల ఉపాధ్యాయులు డీఈఓ ఎండీ అబ్దుల్‌ఘనికి అందించి కేరళకు పంపించారు.

సవరణలు సరికాదు

స్టేషన్ మహబూబ్‌నగర్: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వక్ఫ్ చట్టంలో సవరణలు చేయాలనుకోవడం సరికాదని మిల్లీమహాజ్ మహబూబ్‌నగర్ కన్వీనర్ తఖీ హుస్సేన్ అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం సమావేశంలో మాట్లాడారు. ఆస్తులపై నియంత్రణ సాధించాలనే ఆర్ఎస్ఎస్ ఎజెండా ప్రకారం నడుచుకుంటున్నారని ఆరోపించారు. బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని పార్టీలకు లేఖలు రాస్తామని తెలిపారు. చీఫ్ ప్యాట్రన్ ఖాజా ఫయాజుద్దీన్ అన్వర్‌పాష, కోకన్వీనర్లు మిర్జా ఖుద్దూస్‌బేగ్, హాఫిజ్ ఇద్రీస్, నూరుతోపాటు అబ్దుల్లా సున్నీ, మొయిజ్ పాల్గొన్నారు.

చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో మోసం

జడ్చర్ల టౌన్: అంబేద్కర్ అభయహస్తం వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం బీజేపీ ఎస్సీమోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్ సత్యనారాయణరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. జిల్లా అధ్యక్షుడు కొంగళి శ్రీకాంత్, అధికార ప్రతినిధి బాలవర్ధన్‌గౌడ్ మాట్లాడారు. చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో దళితులను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. అనేక హామీలు గుప్పించి ఒక్కటి నెరవేర్చటం లేదన్నారు. రాష్ట్రవ్యాప్త ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. జగదీశ్, పవన్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, నవీన్‌కుమార్‌రెడ్డి, నరేష్‌లు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలి'

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ఎస్సీ వర్గీకరణపై తీర్పు మోదీదని మాలమహానాడు జాతీయ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటస్వామి అన్నారు. వర్గీకరణను రద్దు చేయాలని అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావుకు వినతి పత్రం సమర్పించారు. రాజకీయాల కోసం చిచ్చు పెట్టవద్దన్నారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు యాదయ్య, రాములు, మహేందర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరణ చేపట్టాలి

మహబూబ్‌నగర్ రూరల్: తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా నిష్పతి ప్రకారం వర్గీకరణ చేపట్టాలని, అందుకోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేయడానికి సంఘాలు మరో పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ (ఆర్ఆర్) రాష్ట్ర అధ్యక్షుడు రాయికంటి రాందాస్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కమ్యూనిటీహాల్‌లో ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. సెప్టెంబర్ రెండో వారంలో విజయోత్సవ సభను నిర్వహించాలని తీర్మానం చేశారు. పరమేశ్వర్, యాదయ్య, గోపాల్, అశోక్, ఎల్.రమేష్, సురేష్ పాల్గొన్నారు.

జడ్చర్ల అభివృద్ధికి నిరంతర కృషి

జడ్చర్ల: నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తెలిపారు. సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. బండమీదిపల్లి నుంచి శంకరాయపల్లి తండా, అదేవిధంగా మాటుబండ తండా బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. త్వరలోనే 3500 డబుల్‌బెడ్ రూం ఇళ్లను పంపిణీ చేస్తామన్నారు. ఎంఈఓ మంజులాదేవి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటయ్య పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ..

జడ్చర్ల టౌన్: సిగ్నల్‌గడ్డ పెద్దట్యాంక్ వద్ద లైట్‌మోటార్ వెహికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించుకుంటున్న మైసమ్మ ఆలయ పనులకు స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. తనవంతు సహకారం అందిస్తానని ప్రకటించారు. యూనియన్ అధ్యక్షుడు బి.రవిశంకర్, వార్డుకౌన్సిలర్ సతీష్ తదిరులు పాల్గొన్నారు.

రాజాపూర్: ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి సోమవారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. కల్లెపల్లి నుంచి గోరిగడ్డతండా వరకు చేపట్టబోయో బీటీరోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. బాలానగర్‌లో మొక్కలు నాటిన అనంతరం బోడజానంపేట్ నుంచి నామ్యాతండా బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీడీఓ మశ్చందర్, నాయకులు పాల్గొన్నారు.



మాటుబండతండా బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

బాధ్యులను కఠినంగా శిక్షించాలి



ధర్నా చేస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ రూరల్: షాద్‌నగర్‌లో దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీసులను ఉద్యోగం నుంచి డిస్మిస్ చేయాలని..సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కేవీపీఎస్, సీఐటీయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. నాయకులు కిల్లె గోపాల్, కుర్మయ్య మాట్లాడారు. దొంగతనం నెపంతో క్రూరంగా హింసించారని ఆరోపించారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు మాణిక్యంరాజు, ఎం.కుర్మయ్య, నల్లవెల్లి కురుమూర్తి, కడియాల మోహన్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): షాద్‌నగర్‌లో దళిత మహిళను అక్రమంగా అరెస్టు చేసి తీవ్రంగా చిత్రహింసకు గురిచేసిన పోలీసులతో పాటు ఇతర బాధ్యులను చట్టపరంగా శిక్షించాలని.. తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా సమన్వయకర్త బిచ్చారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్‌చేశారు.

నల్లబ్యాడ్జీలు ధరించి కార్మికుల నిరసన

జడ్చర్ల టౌన్: సమస్యల పరిష్కారం కోరుతూ దశలవారి పోరాటం ప్రారంభించిన మున్సిపల్ కార్మికులు సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధుల్లో పాల్గొన్నారు. అపరిష్కృతంగా ఉన్న పీఎఫ్ సమస్యతోపాటు ఒకపూట పనిదినం స్థానికంగా కమిషనర్, పాలకవర్గం చేతుల్లోనే ఉందని మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేశ్ అభిప్రాయపడ్డారు. కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి స్వచ్ఛదనం- పచ్ఛదనం ర్యాలీలో పాల్గొనటంతో అన్నివర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది.



నల్లబ్యాడ్జీలతో విధుల్లో పాల్గొన్న కార్మికులు

మిగులు భూమిని పేదలకు ఇవ్వండి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ న్యూటౌన్: ప్రభుత్వ మిగులు భూమిని నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ మోహన్‌రావును కలిసి నాయకులు విన్నవించారు. హన్వాడ రెవెన్యూ శివారులోని 718 సర్వే నంబర్‌లో 297 ఎకరాల మిగులు భూమిని పేదలకు పంపిణీ చేయాలని కోరారు. భూమిలేని పేదలను ప్రభుత్వ పరంగా గుర్తించి పట్టాలు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బి.నాగన్న, టీఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు జంబులయ్య పాల్గొన్నారు.

హన్వాడ: మండలకేంద్రంలోని 718 సర్వేనంబర్‌లో ఉన్న ప్రభుత్వ మిగులు భూమిని నిరుపేదలకు పంచాలని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రైతులతో కలిసి ప్రధానరహదారిపై ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. డిటీ ఖలీద్‌మహ్మద్‌కు వినతిపత్రం ఇచ్చారు. యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెంకటయ్య, కార్యదర్శి నాగన్న, మహిళా కార్యదర్శి వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.



నవాబుపేటలో ప్రత్యేక అలంకరణలో శివలింగం



జిల్లాకేంద్రంలో వెండి తొడుగులు అందజేసిన భక్తులు

ఆలయాల్లో శ్రావణమాస పూజలు

స్టేషన్ మహబూబ్‌నగర్: శ్రావణ మాసం ప్రారంభం సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రం కొత్తగంజి హనుమాన్‌నగర్ నీలకంఠ మల్లికార్జున స్వామి ఆలయంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. కొత్తగంజికి చెందిన మనుసాని బద్రీనాథం కుటుంసభ్యులు గణపతికి వెండి తొడుగులు, పాలధార, పంచదార వెండి తొడుగులను మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకొచ్చి దేవాలయంలో అందజేశారు. అనంతరం గద్వాల చంద్రశేఖరరావు ఆలపించిన సంకీర్తనలు అలరించాయి. కార్యక్రమంలో వెంకటేశ్, నర్సింగ్, భరత్‌కుమార్, నాగరాజు, ఆలయ అధ్యక్షులు కొళ్లె శివశంకర్, టంకశాల సోమయ్య, కూనే స్వామి, అశోక్, వాసు, వీరన్న, నందు, దర్పల్లి హరికృష్ణ, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నవాబుపేట: మండలంలో శ్రావణ మాస పూజలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం మండల కేంద్రంలోని కాశీనాథుడి ఆలయం, లోకిరేవు వీరభద్రస్వామి ఆలయం, కోటచింతల దేవాలయం, ఆదిబసవేశ్వర ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు. మండలకేంద్రంలో ప్రధాన పూజారి మఠం రామేశ్వరయ్య శివలింగాన్ని అన్నాభిషేకం చేశారు.

హనుమాన్ చాలీసా పారాయణం

గండేడ్: శ్రావణ మాసం ఆరంభం సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభమయ్యింది. వెన్నాచేడ్‌లోని వెన్నోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఉదయం 4.30 గంటలకు అభిషేకం జరిపించారు. తర్వాత హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. స్థానిక శివాలయంలో రుద్రాభిషేకం నిర్వహించారు. సత్యసాయి సమితి ఆర్గనైజింగ్ సెక్రటరీ శివమల్లప్ప, మాజీ సర్పంచ్ గోపాల్, కర్నె వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర రూరల్: శ్రావణమాసం మొదటిరోజుని పురస్కరించుకుని వెంకటాయపల్లి రంగనాయక స్వామి ఆలయం వద్ద అఖండ దీపం వెలిగించారు. ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు గ్రామస్తులు స్వామివారి విగ్రహానికి పూజలు చేసి ఊరేగింపు నిర్వహించారు.

దేవరకద్ర: మండల కేంద్రంలోని శివాలయం, వీరప్పయ్యస్వామి ఆలయాల్లో శ్రావణమాసం పురస్కరించుకుని అఖండ దీపారాధన ప్రారంభించారు. 41 రోజుల పాటు దీపాలను నిరంతరం వెలిగిస్తారు.



దేవరకద్ర శివాలయంలో భజనలు



హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్న వెన్నచేడ్ గ్రామస్తులు



లోకిరేవు వీరభద్రస్వామి ఆలయంలో భక్తులు



వెంకటాయపల్లిలో..